
www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 24 జులై 2025

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

29న మోడరన్‌లో జాబ్‌మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని మోడరన్ విద్యా సంస్థల ఆవరణలో ఈనెల 29న ఉదయం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ అధికారి వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షణలో వికాస ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 757 పోస్టులను ఈ జాబ్ మేళాలో భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొంటారని పేర్కొన్నారు. 35 సంవత్సరాల వయసు లోపులు టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బిటెక్, పిజి అర్హత గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8897561541, 9989805554 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఆసక్తి, అర్హత గల యువత ఈ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఉప్పు నీరు కొబ్బరికి ముప్పు

- మోడువారుతున్న 'కొబ్బరిచెట్లు'
- ఆక్వా, ఒఎన్‌జిసి కార్యకలాపాలతో నిర్వీర్యం అవుతున్న చెట్లు
- ఉప్పునీటితో చనిపోతున్న వేలాది కొబ్బరిచెట్లు
- పర్యావరణవేత్తలు, రైతుల ఆందోళన

కోనసీమ వాసుల జీవనాధారంలో అత్యంత కీలకంగా ఉండే కొబ్బరి చెట్లు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. వాతావరణ పరిస్థితులు, పర్యావరణ ంలో మార్పులతో పాటు చేపలు, రొయ్యల చెరువుల సేద్యం కారణంగా వేలాది హెక్టార్లలో కొబ్బరి చెట్లు కళ్లముందే నిర్జీవమైపోతున్నాయి. డ్రెయిన్ ను ఆనుకుని రొయ్యల చెరువులు పంట చేలు, కొబ్బరి తోటల పక్కనే ఉప్పునీటి చెరువులు తవ్వి రొయ్యల సాగు చేయడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఆక్వా చెరువుల్లో కెమికల్స్ తో కూడిన కలుషిత నీటిని కాలువల్లోకి వదలడంతో వరి, కొబ్బరికి ముప్పువాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై అధికారులకు పలుమార్లు వినతులు, ఫిర్యాదులు చేస్తున్నా అడ్డుకట్ట వేయడంలేదని వాపోతున్నారు. రాజోలు నియోజకవర్గ పరిధిలో తీరంలోనేగాక మూడు పంటలు పండే భూములున్న పచ్చని పొలాల్లోకి ఉప్పునీరు, కలుషిత నీరు చేరుతోంది. రొయ్యల పట్టుబడి అయిన తర్వాత చెరువుల్లోని రసాయన మందులతో కలుషితమైన వ్యర్థ నీటిని కాలువలు, బోదెలు, మురుగు కాలువల్లోకి మళ్లిస్తున్నారు. పంట దిగుబడులు తగ్గడం తదితర సమస్యలతో రైతులు నష్టపోతున్నారు.

ప్రజాశక్తి - రాజోలు

కోనసీమ తీర ప్రాంతం వెంబడి కొబ్బరి తోటలు మోడువారుతున్న పరిస్థితులు ఎక్కడికక్కడ కనిపిస్తున్నాయి. అంతర్వేది నుంచి యానాం వరకు తీరం వెంబడి వేల ఎకరాల్లో కొబ్బరి చెట్లు నిర్జీవమై పోయాయి. ఉప్పునీటి రొయ్యల చెరువులు కారణంగా చెట్లు పాడైపోతే మరి కొన్నిచోట్ల ఒఎన్‌జిసి కార్యకలాపాల వల్ల వెలువడుతున్న కాలుష్యంతో ఆ పరిసరాల్లోని కొబ్బరి చెట్లు తలలు వాలేస్తున్నాయి. ఇప్పుడు రొయ్యలు, చేపల చెరువులు ఎక్కడ సాగు జరుగుతున్నా ఆ ప్రాంతంలో కొబ్బరిచెట్లు, వరి సేద్యానికి తీవ్రంగా ముప్పు పొంచి ఉంది. అయినప్పటికీ అటు అధికారుల నిర్లక్ష్యం, ఇటు స్వార్థపరుల ప్రయోజనాలకు పచ్చనిపంటలు మాడి మసైపోతున్నాయి. ఇక కొన్నిచోట్ల డ్రెయిన్ల వెంబడి సముద్రపునీరు వెనక్కి ముంచెత్తడం, ఆ నీరు సమీప పొలాలకు వినియోగించడం వంటి పరిస్థితుల వల్ల కొబ్బరి తోటలు, పంటచేలు నాశనమవుతున్నాయనడానికి శంకరగుప్తం డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న వందల ఎకరాల్లో కొబ్బరి తోటల ధ్వంసమే ఇందుకు నిదర్శనం. రాజోలుదీవిలో అతి ప్రధానమైన శంకరగుప్తం డ్రెయిన్ నుంచి వెనక్కు సముద్రపు నీరు రావడం వల్ల సమీపం లోని అనేక గ్రామాకు చెందిన వేలాది కొబ్బరి చెట్లు మోడుబారుతున్నాయి. మలికిపురం మండలం పరిధిలోని సుమారు పది గ్రామాలకు చెందిన కొబ్బరి చెట్లు ఉప్పునీటి కారణంగా దెబ్బతిని పాడైపోతున్నాయంటూ మలికిపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తరచూ ఆ భూముల్లో ఆందోళనలకు దిగుతున్నారు. ఎనిమిది గ్రామాల గుండా సాగే శంకరగుప్తం డ్రెయిన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రెండు వేల ఎకరాల విస్తీర్ణంలో వేలాది కొబ్బరి చెట్లలోకి డ్రెయిన్ గుండా సముద్రపు నీరు పోటెత్తడంతో చెట్లన్నీ నాశన మయ్యాయి.



మోడు వారిపోయిన కొబ్బరి చెట్లు

నీటి ఎద్దడికి క్రాస్‌బండ్లు వేసినా...

దాళ్వా చేలకు పూర్తి స్థాయిలో నీరందించేందుకు కూడా వేపచెట్టు మీడియం డ్రెయినుకు (క్రాస్‌బండ్) అడ్డుకట్టలు వేసి అందులోని నీటిని పి.గన్నవరం ప్రధాన పంట కాలువలోకి మళ్లించి వరి చేలకు సాగు నీటిని అందిస్తున్నారు. అంటే ఆక్వా కలుషిత నీటితో కూడిన డ్రెయినులోని నీటిని నేరుగా పంట చేలకు అందిస్తున్నట్లేనని రైతులు వాపోతున్నారు. శంకరగుప్తం మేజరు కాలువలోని ఉప్పు నీటి ప్రభావం వల్ల పలు తీర గ్రామాల్లో కొబ్బరి తోటలు నాశనమవుతున్నాయి. రాజోలు నియోజకవర్గంలోగుడిమెళ్లంక, రామరాజులంక తదితర గ్రామాల్లో కూడా ఆక్వా కలుషిత నీటిని గన్నవరం ప్రధాన పంట కాలువలోకి మళ్లిస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఆక్వా చెరువుల్లోని కలుషిత నీటిని నిబంధనలకు విరుద్ధంగా పంటకాలువల్లో రాత్రులు ఇంజిన్లతో వదిలేస్తున్నారు. నిబంధనలు ఉన్నా అమలు కావడంలేదు.

ఇదీ సమస్య తీవ్రత

మురుగు కాలువల్లోకి సముద్ర నీరు చేరుతుండటంతో ఖరీఫ్లో సుమారు 20 వేల ఎకరాలు వరి సాగుకు రైతులు దూరంగా ఉంటున్నారు. కూనవరం ప్రధాన మురుగు కాలువపై ఉప్పలగుప్తం, అమలాపురం, ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాలకు సంబంధించి 28 వేల ఎకరాల వరిచేలు ముంపునకు గురవుతున్నాయి. కూనవరం మొగమూసుకు పోవటంతో ముంపు సమస్య కారణంగా రైతులు ఖరీఫ్ సాగు చేయడంలేదు. అల్లవరం, అయినవిల్లి, అమలాపురం మండలాల్లో 35 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన ముంపునీరు వాసాలతిప్ప, లోయర్ కౌశిక ప్రధాన మురుగు కాలువల్లోంచి ప్రవహించి రామేశ్వరం మొగవద్ద సముద్రంలో కలుస్తుంది. సముద్ర పోటు ప్రభావంతో కూనవరం, రామేశ్వరం మొగలు మూసుకుపోవటంతో ముంపునీరు దిగడం లేదు. సముద్ర పోటు సమయంలో ఉప్పునీరు కరవాక నుంచి శంకరగుప్తం ప్రధాన మురుగు కాలువలోకి చేరుతుండటంతో కరవాక, కేశనపల్లి, శంకరగుప్తం, తూర్పుపాలెం, పడమటి ప్రాంతాల పరిధిలో 10వేలకుపైగా కొబ్బరిచెట్లు దెబ్బతిన్నాయి.

అనుమతులు రద్దు చేస్తాం..

నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువుల్లో నీటిని పంటకాలువల్లోకి వదిలితే అనుమతులు రద్దు చేస్తాం.రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం.స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఉప్పునీటి బోర్లు తొలగిస్తాం. ఇబ్బందులున్న చోటపరిశీలించి సంబంధిత రైతులకు నోటీసులిస్తాం. నిబంధనలకు విరుద్ధంగా కలుషిత నీటి మళ్లిస్తున్నట్లు ఫిర్యాదులొస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

-గోపాలకృష్ణ ,ఎఫ్‌డిఒ, రాజోలు

స్మార్ట్ మీటర్లను అడ్డుకోవాలని పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్మార్ట్ మీటర్లు బిగించడానికి అందరూ వ్యతిరేకించాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. సిపిఎం ధ్వర్యంలో ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి బొండాయి కోడు తూము సీతారాంపేట 13వ వార్డులో అదాని స్మార్ట్ మీటర్లను మీ ఇంటికి బిగించకుండా అడ్డుకోండి అని ప్రచారం చేశారు. జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ మీటరు వాడటం వలన సె సెల్ పాన్ పద్ధతిలో మాదిరిగా ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జి చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇంటికి వచ్చే రీడింగ్ తీసే పద్ధతి ఉండదని, బిల్లు రూపంలో ఇవ్వడం ఉండదని, తెలియజేశారు. ఆన్ లైన్ లోనే ఆదానీ కంపెనీ రీడింగ్ చూస్తుంది ఆన్లైన్లోనే బిల్లు పంపుతుంది. సమాధానం చెప్పే నాథుడు ఉండడన్నారు. మనం ముందుగా ప్రీ పెయిడ్ చేసిన డబ్బులు అయిపోతుండగా మెసేజ్ మాత్రం పెడతారన్నారు. మరల రీఛార్జ్ చేయించుకోవాలన్నారు. మెసేజ్ చూడకపోయినా, డబ్బులు లేకపోయినా కరెంటు ఆగిపోతుందన్నారు. ఇప్పటిలాగా 15 రోజులు ఆగి కట్టే అవకాశం లేకుండా పోతుందన్నారు. ముందే పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. జవాబు దారి తనం ఉండదు అని అన్నారు. అంతేకాకుండా డిమాండ్ ను బట్టి పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, చలికాలం ఒకరేటు, వేసవికాలం మరొక రేటు, ఎప్పుడు పడితే అప్పుడు రేట్లు పెంచే అవకాశం ఉంటుందని అన్నారు .నేడు ప్రయివేటు టెలిఫోన్ కంపెనీలైన జియో, ఎయిర్టెల్ వంటి కార్పొరేట్ సంస్థలు అడ్డగోలుగా దోచుకుంటున్న మాదిరిగానే రేపు కరెంటుకు కూడా ఇదే గతి పడుతుందని తెలియజేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వము ఈ స్మార్ట్ మీటర్లను బిగించుతున్నప్పుడు వ్యతిరేకించినటువంటి టిడిపి నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అదే తరహాలో స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతున్నదన్నారు.ఇది చాలా నష్టదాయకం అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలకు పూనుకున్నదన్నారు. నిబంధనలు మార్చేసిందన్నారు. దేశంలోని ప్రతి వినియోగదారుడుకి స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్రాలను ఆదేశించిందన్నారు. విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రయివేటు సంస్థలకు ధారా దత్తం చేయాలని హుకుం జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభు త్వాలకు నిధులు, అప్పులు ఎరగా చూపించి లొంగదీసుకున్నదన్నారు.. స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని చెప్పిన టిడిపి నేతలే నేడు మీటర్లు బిగించాలని ఆదేశం ఇవ్వడం ప్రజలను వంచన చేయడమేనని అన్నారు. అందువల్ల అందరం కలిసి ఈ స్మార్ట్ మీటర్లను అడ్డుకుందామన్నారు. దానికి అపార్ట్మెంట్ వాసులందరూ ఆ విధంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాము బాలయ్య, ఎస్.సూర్య నారాయణ, కె. లక్ష్మణరావు, పెయ్యల దుర్గాప్రసాద్, దుర్గ బాబు, తాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లపై వ్యతిరేక ప్రచారం

డెంగీ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకురు అగ్రహారం హై స్కూల్ నందు డెంగీ మాసోత్సవాలు సందర్భంగా అంబాజీపేట పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం డెంగీ నిర్మూలనై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. దోమ పుట్టరాదు - దోమ కుట్టరాదు ఆరుబయట లోపల మురుగునీటి నిల్వలు ఉంచరాదన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం నినాదాలతో హైస్కూల్ విద్యార్థులతో కలసి అగ్రహారం సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ముందుగా డెంగీ వ్యాధి నిర్ధారణ, నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం అక్కి రాజు శేష సాయి, ఉప సర్పంచ్ బంధన రాంబాబు, స్కూల్ సభార్డినేటర్ ఎస్.రాజబాబు, ఎంపీహెచ్ఎస్ ఎ రాధికా నరసింహ, ఎఎన్ఎం రాజేశ్వరి, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్, పిహెచ్‌సి, వైద్య సిబ్బంది

పెరిగిన ధరలను తగ్గించాలి

ప్రజాశక్తి - రావులపాలెం

పెరిగిన ధరలు తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్స్ సంఘ అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు, ఉమ్మడి రాష్ట్రాల కన్వీనర్ రమ్మీ సురేష్ అన్నారు. స్థానిక ఫంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు కర్రి రామకృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమ్మీ సురేష్, ఎస్. వెంకట్రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని మండల స్థాయి ఆపరేటర్లు ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చున్నారు. ఉమ్మడి జిల్లాలలోని మండల ఇన్‌ఛార్జి మీటింగునకు హాజరై పే ఛానల్ రేటు దిగిరావడం కోసం నిరసన వ్యక్తం చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. త్వరలో రేట్లు తగ్గించకపోతే అంతా సమిష్టి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.లక్ష్మిప్రసాద్, కోశాధికారి డి గోవిందు రాయులు ,ముఖ్య నాయకులు,కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కపిలేశ్వరపురం, అంగర, వల్లూరు కు సంబంధించి ఎజియల్ ఫీడర్‌పై లైన్లు మరమ్మతులు తదితర పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె రత్నాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని అంగర, పడమరఖండ్రిక, వెదురుమూడి, టేకి, మాచరమట్లలు, శ్రీరామపురం, వల్లూరు, గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

మినీ ఫిషింగ్ హార్బర్ నిర్వహణకు కార్యాచరణ

ప్రజాశక్తి - అమలాపురం

అంతర్వేదిపల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ పూర్తిస్థాయిలో నిర్వహణ చేపట్టేలా కార్యాచరణ రూపొందించామని రాజోలు ఎంఎల్ఎ శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మినీ ఫిషింగ్ హార్బర్ 14 మంది కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు కమిటీ అధ్యక్షులు, కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి హార్బర్లో పూర్తిస్థాయి వసతుల కల్పనకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలపై కమిటీ సభ్యులతో సమీ క్షించారు. ఎంఎల్ఎ దేవవరప్రసాద్ మాట్లాడుతూ మినీ హార్బర్‌కు నీటి వసతి కోసం రూ.30 లక్షల అంచనా వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి పల్లిపాలెం నుండి పైప్లైన్ ద్వారా సరఫరా చేయాల్సి ఉందన్నారు. మినీ హార్బర్ కు వెళ్లే అప్రోచ్ రోడ్డును నరేగా అనుసం ధానంతో మెటీరియల్ కాంపోనెంట్ కింద సిసి రోడ్డు రూ. 20లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మౌలిక సదుపా యాలు పూర్తిస్థాయి లో కల్పించిన యెడల రోజువారి సుమారు 200 పైబడి పడవలు రాకపోక లు సాగించి చేపల ఉత్పత్తి ఎగుమతి దిగు మతి లావాదేవీలు జరిగి మత్స్యకారుల జీవనోపాదులు మెరుగుపడతాయన్నారు. ప్రతిరోజు ఈ మినీ హార్బర్ నుంచి సింగపూరు, బెంగుళూరు గోవా హైదరాబాదు ముంబాయి, కేరళలకు చేపల ఉత్పత్తులు ఎగు మతి అవుతున్నాయన్నా రు. విద్యుత్ సరఫరాకై రూ.19.5లక్షలు అంచనా వ్యయంతో రెండు కిలోమీటర్ల మేర ఎల్టి లైన్ నిర్మించడానికి ప్రతిపాదనలు రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, మత్స్య శాఖ జెడ శ్రీనివాసరావు, ఎడి వర్ధన్, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ పద్మనాభం, ఎస్ఐ శాస్త్రి, అంతర్వేది పాలెం సర్పంచ్ ఒడుగు శ్రీనివాస్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు కోలాటి నరసింహ స్వామి ఆచార్యులు కమిటీ సభ్యు లు డివిజన్ స్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎంఎల్ఎ తదితరులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - కాట్రేనికోన

బాల్య వివాహాలు చేసిన వారు చట్టరీత్యా నేరస్తులేనని మహిళా శిశు సంక్షేమ శాఖ ముమ్మిడివరం ప్రాజెక్టు సిడిపిఓ నిహారిక హెచ్చరించారు. కాట్రేనికోన మండల పరిషత్ సమావేశపు హాలు నందు బుధవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ తులసి అధ్యక్షతన మండల స్థాయి చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. సిడిపిఒ నిహారిక మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే తక్షణమే గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను చేసిన నింధితులకు కోర్టు రూ.లక్ష జరిమానాతో పాటు రెండేళ్ళు జైలు శిక్షణ విధిస్తుందన్నారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసి మానిటరింగ్ కమిటీకి తెలియచేయాలన్నారు. మహిళలు, మైనర్ బాలికలుపై వేధింపులు అఘాత్యాలు, బాల్య వివాహాలను అడ్డుకునేందుకు గ్రామ స్థాయి మోనటరింగ్ కమిటీలు జిల్లా అధికారులకు, పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాలల పరిరక్షణ, చైల్డ్ బెగ్గింగ్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు నిర్మూలన, బాలికలపై వేధింపులు నిర్మూలనపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల పాత్రపై సభ్యులకు శిక్షణ అందించారు. అనంతరం తహశీల్దారు ఎంవిఎస్.లక్ష్మి, ఎంపిడిఒ వెంకటాచలం పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసరాజు, ఎంఇఒ-2 ఎం.వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

15 మందికి కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

డాక్టర్ మనోహర్ జేమ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కామనగరువు పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ నక్క అరుణ్ కుమార్ చేతుల మీదుగా 15 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ రిడీమ్ కమ్యూనిటీస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మనోహర్ జేమ్స్ అమెరికాలో ఉంటూ దేశంలో మొత్తం 9 రాష్ట్రాలలో ముఖ్యంగా కోనసీమలో అనేక మందికి సహాయం చేస్తూ కుట్టు మిషన్ లు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజుల పూడి భాస్కరరావు, నక్క చంద్రశేఖర్, రిడీమ్ కమ్యూనిటీస్ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డేనియల్ కెనడి బి., ట్రెజరర్ పి బుజ్జిబాబు, బి. ఓష్ఫ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని బుధవారం ఇరగవరం మండలం రేలంగికి చెందిన పులుపు అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్య అన్నదాన నిధికి రూ.10,000 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ భవాని తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి గౌరవ సత్కారం

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలోని మోడేకుర్రు గ్రామ సచివాలయము నందు 2019 నుండి 2025 వరకు సేవలందించిన పంచాయతీ సెక్రటరీ, సిబ్బందికి సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గౌరవ సత్కరించారు. మోడేకుర్రు గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని వారి సేవకులు అభినందనలు తెలియజేస్తూ, వారిచే అందించిన సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, ఎంపిటిసి సభ్యులు రెడ్డి శ్రీనివాస్, వార్డు సభ్యులు గన్నవరపు స్వప్న జోజి, గంటా ఆదిలక్ష్మి, కడలి మీరా సాహెబ్, మోర్త విజయలక్ష్మి సత్యనారాయణ, మైగపుల సూర్యకుమారి అమ్మిరాజు, పంచాయతీ కార్యదర్శి రంభాల శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొని సచివాలయ సిబ్బందిని అభినందించారు.

మహేష్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

యువకుడు దోనిపాటి మహేష్‌పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. వివరాలు ఇవి..

ముమ్మిడివరం: యువకుడు దోనిపాటి మహేష్ పై విచక్షణారహితంగా దాడి చేసి గాయపర్చిన దోషులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ మండల శాఖ డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద యలమంచిలి బాలరాజు అధ్యక్షతన కెవిపిఎస్ మండల కమిటీ అత్యవసర సమావేశం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, దీనికి నిదర్శనమే అయినవిల్లి మండలం వెలవలపల్లి కి చెందిన దోనిపాటి మహేష్ పై మంత్రి అనుచరులం అంటూ యల్లమిల్లి విజయ్ అతని అనుచరులైన ఒక ప్రయివేటు కాలేజీ యాజమాన్యం యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి లక్షల్లో డబ్బులు వసూళ్లు చేయడమే కాకుండా, ఇచ్చిన డబ్బులు అడిగినందుకు మహేష్ పై విచక్షణా రహితంగా దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ మహేష్ కుటుంబానికి ప్రభుత్వమే ఆర్థికసాయం అందించి రక్షణ కల్పించాలన్నారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా దోషులను శిక్షించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, నక్కా అరుణ్ కుమార్, నిమ్మకాయల వెంకటేష్, కె.లక్ష్మణ్, పలువురు పాల్గొన్నారు. **అమలాపురం:** అమలాపురంలో దళిత యువకుడు దోనిపాటి మహేష్ పై దాడి చేసిన కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేయాలని వైసిపి ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. బుధవారం అమలాపురం గాంధీ బొమ్మ సెంటర్లో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించిన ధర్నా చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కుంచె రమణారావు, చింతా రామకృష్ణ, నాతి శ్రీనివాస్, పినిపే జయరాజ్, ఉండు బాబ్జి, నక్క సంపత్, తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** వెలువలపల్లికి చెందిన దళిత యువకుడు దోనిపాటి మహేశ్వరరావుపై దాడి జరిగినట్లు మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్ తెలిపారు.ఈ విషయమై మానవ హక్కుల వేదిక రాష్ట్ర, జిల్లా బాధ్యులు బుధవారం మహేశ్వర రావు తో మాట్లాడి నిజనిర్ధారణ చేశారు.పోలీసులు నిష్పక్ష పాతంగా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి జిల్లా అధ్యక్షుడు ఎండి. ఇక్బాల్ కార్యవర్గ సభ్యుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట.

ఇటీవల ప్రయివేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు సి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 28 మందికి రూ.20,36,260 చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను బుధవారం మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో సహాయం అందించి తమను ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి -మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలతో మండపేట మున్సిపల్ కమిషనర్ టివి. రంగారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రాయితీతో అందిస్తున్న సోలార్ రూట్ టాప్ లను ప్రతి ఒక్కరు తమ ఇంటిపై అమర్చుకుని విద్యుత్ బిల్లులలను తగ్గించుకోవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీతో అందిస్తున్న పిఎం సూర్య ఘర్ పథకం గురించి వార్డులో ఇంటింటికీ వెళ్లి తెలియజేయలన్నారు. ప్రతి ఇంటికి సోలార్ రూఫ్‌టాప్‌ను నిర్మించుకోవడం వల్ల విద్యుత్ బిల్లు తగ్గించుకోవచ్చు అనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు . ఈ సూర్య ఘర్ ద్వారా సోలార్ రూఫ్ టాప్‌ను అమర్చుకోవడానికి బ్యాంకులు తక్కువ వడ్డీ తో రుణాలు మంజూరు చేయటం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్‌లు డి.పవన్ కుమార్, అనూష లక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎజెఎన్.శ్రీనివాస్, మెప్మా ఆర్ పి లు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

కౌలు రైతుల గుర్తింపు కార్డుల కోసం వినతి

ప్రజాశక్తి - మామిడికుదురు

కౌలు రైతులకు భూ యజమాని సంతకం అవసరం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు బుధవారం మామిడికుదురు తహశీల్దార్ సునీల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు ఎరువులు,పురుగుమందులు సబ్సిడీ పై సాగుదారులకు ఇవ్వాలని కౌలు రైతులందరికీ రుణాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో తాటికాయల ఉదయ భాస్కర్, గంధం శ్రీను,రాయుడు ఆనందరావు, తాడి సుధాకర్, సత్తి ధర్మారావు తదితర కౌలు రైతులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత చంద్రకుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

పాలగుమ్మి జడ్‌పి ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌ను బుధవారం ఉపాధ్యాయులు సన్మానించారు. సిందూర్ ఐ సెల్యూట్ ఇండియన్ సోల్జర్స్ అనే అంశంపై జాతీయస్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీలో గ్రేట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డును చంద్రకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. చంద్రకుమార్ మాట్లాడుతూ తాను సమగ్ర శిక్ష ప్రాజెక్టులో కాంట్రాక్టు పద్ధతిలో పార్ట్ టైం ఇనస్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్‌గా పని చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుంట్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం


రామచంద్రపురంలోని రాజా కాక్‌షాట్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు డిఇఒ షేక్ సలీం బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(గణితం)-1, స్కూల్ అసిస్టెంట్(తెలుగు)-1, ఎస్‌జీటీ తెలుగు-2 పోస్టులకుగాను ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు సిఎస్ఇ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు

'బుద్ధునితో నా ప్రయాణం' నాటక కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కిమ్స్ హాస్పిటల్ ఆడిటోరియం నందు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అభ్యుదయ అకాడమీ కళాకారులచే బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని ఈ నెల 25వ తేదీన ప్రదర్శించనున్నారు. ఈ నాటకానికి సంబంధించి కరపత్రాలను బుధవారం అమలాపురం డిఎస్‌పి టిఎస్ ఆర్‌కె.ప్రసాద్, పట్టణ సిఐ వీరబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. .ఈ సందర్భంగా బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు రాంబోది కాశి, డిఎస్‌పి టిఎస్ఆర్‌కె ప్రసాద్, పట్టణ సిఐ వీరబాబులకు బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్నికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ జిల్లా కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు ముత్తాబత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని జగన్నయ కులపాలెం-తాళ్లపాలెం రోడ్డు మధ్యలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తాళ్ల పొలం గ్రామానికి చెందిన వను కష్ణ(48) మృతి చెందారని ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

విధి నిర్వహణలో లైన్‌మ్యాన్ మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లికి చెందిన విద్యుత్ లైన్‌మ్యాన్ బిళ్ళ చంద్రరావు(46) విధి నిర్వహణలో అస్వస్థతకు గురై బుధవారం మృతి చెందారు. ఆదివారం రాత్రి కరెంటు సరఫరా నిలిచిపోవడంతో పునరుద్ధరించడానికి వెళ్లి పాశర్లపూడి ఏటిగట్టు ప్రాంతంలో పడిపోయాడు. సహచర లైన్‌మ్యాన్ అమలాపురంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మతి చెందాడని తెలిపారు అతని కుటుంబ సభ్యులను ఎపిఇ టిడిసిఎల్ ఉద్యోగులు పరామర్శించారు

చోరీ కేసులో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి -కొవ్వూరు

మోటార్ సైకిల్ చోరీకి పాల్పడిన కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరకి ఎజెఎఫ్‌సిం జడ్జి కె.నాగలక్ష్మి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. ఈ ఏడాది పట్టణంలో రెండు వేర్వేరు చోట్ల బైకుల చోరీకి పాల్పడ్డారన్నారు. ఈ కేసులో నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ శిక్ష విధించినట్టు ఆయన తెలిపారు.

బైకుల చోరీ కేసులో..

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం పోలీస్ స్టేషన్లో 2024లో బైక్ దొంగతనాల కేసులో బండారు రాము అనే నిందితునికి రాజమహేంద్రవరం ఏడో అదనపు కోర్టు నేరస్తుడికి ఏడు నెలల జైలు శిక్ష విధించారు. ముద్దాయి అరెస్ట్ అయిన నాటి నుండి నేటి వరకు రిమాండ్ ఖైదీగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉండగా ఆ కాలాన్ని (7 నెలలు)శిక్ష కాలంగా కోర్టు పరిగణించినట్టు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు.



ఆన్లైన్ నమోదులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజు

పారదర్శకంగా అసెస్మెంట్లు నమోదు చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

స్వర్ణ పంచాయతీల ద్వారా అన్ని రకాల అసెస్మెంట్‌లు పారదర్శకంగా ఆన్లైన్ నమోదు చేయాలని ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీలో జరుగుతున్న నమోదులను ఆయన పరిశీలించారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్లను జరిగిన, జరగబోయే నమోదులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెస్మెంట్లు, పన్నులు, ఇంటి అడ్రస్‌లు, వారి పేర్లు నమోదుల విషయంలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అనధికార లే ఔట్ల జోలికి పోవద్దని కార్యదర్శులకు ఆదేశించారు. అలాగే స్వర్ణ పంచాయతీని ప్రణాళికబద్ధంగా నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

రావులమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి -అంబాజీపేట

వాకలగరువు గ్రామ దేవత శ్రీ రావులమ్మ తల్లి అమ్మవారికి బుధవారం గ్రామ ఆడపడుచులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆషాడం సారె సమర్పించారు. యాత్రికుల కోలాహం నడుమ గ్రామ ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలని కోరుతూ ఆషాడం సారె సమర్పించారు. రావులమ్మ ఆలయాన్ని పూలతో అలంకరించారు. పలు రకాల పండ్లు, స్వీట్లు, చలివిడి పానకాలు, వడపప్పు సమర్పించారు.

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని నియోజకవర్గ మైనారిటీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రామచంద్రపురం నుంచి కోనసీమ జిల్లా అమలాపురం వెళ్లాలంటే కోటిపల్లి గోదావరి దాటి అక్కడ నుంచి అమలాపురం వెళ్ళి కలెక్టర్ , జిల్లా అధికారులను కలవాలంటే కనీసం 2 గంటలు సమయం పడుతుందన్నారు. యానాం బైపాస్ నుండి అమలాపురం వెళ్లాలంటే కనీసం3 గంటలు పడుతుందన్నారు. .దీని వలన సమయం వథా అవుతుందన్నారు. గత ప్రభుత్వం లో నూతన జిల్లాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలు అభిప్రాయ సేకరణ చేస్తామని చెప్పి అర్జీలు స్వీకరించి ప్రజలు అభిప్రాయ సేకరణ చేయకుండానే క్రొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని దగ్గరగా ఉండే కాకినాడ జిల్లాలో కలపాలని గతంలో పోరాటం చేశామని. గత పాలకులు ఆ పోరాటానికి ఆటంకాలు కలిగించారని అన్నారు. అయితే రామచంద్రపురం నియోజకవర్గం లో ఉన్న మూడు మండలాలు అనగా రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాలు ఉండగా కేవలం కాజులూరు మండలాన్ని మాత్రమే గత పాలకులు తమ స్వార్థంతో కాకినాడ జిల్లాలో కలిపి మిగిలిన రెండు మండలాలను కలపకుండా నియోజకవర్గం ప్రజలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా నియోజకవర్గం ప్రజలు స్పందించి మన పిల్లలు భవిష్యత్తు కొరకు కాకినాడ జిల్లాలో కలుపుట కొరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన: మంత్రి

ప్రజాశక్తి - కాకినాడ, రౌతులపూడి

రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని 39వ డివిజన్లోని చీడీలపొరలో ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ దీపిక అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించారు. అనంతరం గర్భిణులకు జరిగిన సామూహిక సీమంతం కార్యక్రమంలో పౌష్టిక ఆహార కిట్లు అందించి ఆశీర్వదించారు. ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేసిన సుమారు రూ.7 లక్షల విలువ చేసే చెక్‌లను అందజేశారు. అనంతరం మోటార్ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లిపూడి వీరు, సుంకర పావని, తుమ్మల రమేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే రౌతులపూడి మండలంలోని ఎస్‌పైడిపాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో నెలకున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఎఎంసి ఛైర్మన్ బద్ధిమని రామారావు, టిడిపి మండల అధ్యక్షులు తామర సత్యనారాయణ, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ సర్పంచ్ గొళ్ళు పెద్ద దివాణం, తదితరులు పాల్గొన్నారు.

రూ.26 వేలు పలికిన పులస

ప్రజాశక్తి - యానాం

గోదావరి నదికి వరదలు వస్తుండడంతో యానాంలో పులసల సందడి కొనసాగుతోంది. ప్రస్తుతం వేలంలో పులస చేపలు భారీ ధర పలుకుతున్నాయి. బుధవారం జరిగిన పాటలో 2 కిలోల పులస వేలంలో రూ.26 వేలకు భారీ ధర పలికింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ధర కావడం విశేషం. ఈ సీజన్‌లో పులస చేపల కోసం చాలా మంది ఆసక్తి కనబర్చడం ఆనవాయితీ. ఈ సీజన్‌లో తొలి పులస చేప యానాం ఫిష్ మార్కెట్‌లో రూ.4 వేలు ధర పలికింది. కాని అది పులస కాదు విలస అని అపోహలు ఉన్నాయి. అయితే తర్వాత వచ్చే చేపలకు పులస ప్రియులు వేలంలో పోటీ పడడంతో మరో చేప రూ.15వేలు పలికింది. తర్వాత దొరికిన రెండు పులస చేపలు రూ.13 వేలు, రూ.18 వేలుగా అమ్ముడయ్యాయి. ఈ వారంలో మరో చేప రూ.22 వేల ధర పలికింది. అయితే తాజాగా 2 కిలోల పులస చేప రూ.26 వేలు పలికింది. ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన బెజవాడ సతీష్ రూ.26 వేలకు పులసను దక్కించుకున్నారు. యానాంలో పులసల సందడి మరికొన్ని రోజుల పాటు కొనసాగనుంది. గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది గోదావరికి వరద నీటి తాకిడి పెరగడంతో పులస చేపల సీజన్ మొదలైంది. నదికి ఎర్ర నీరు ఉధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి: జడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్‌పి సిఇఒ లక్ష్మణ్ ఆదేశించారు. బుధవారం మండలంలోని కోరంగి పంచాయతీ సీతారాంపురంలో ఆయన పర్యటించారు. ప్రతాప్ నగర్‌లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఇంటిలో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తగా పంచాయతీ అందజేసిన డస్ట్ బిన్ లలో వేయాలని సూచించారు. ఏ ప్రాంతానికి ఏ రోజు, ఏ సమయంలో చెత్త సేకరణ వాహనాలు వస్తాయో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగాలని అన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి జిల్లా అధికారులు పర్యటనలు చేస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా పి-4 సర్వేలో సీతారాంపురంలో గుర్తించిన తిరునగరి సుగుణ కుటుంబాన్ని సందర్శించి కుటుంబ జీవన వవిధానం, ఆర్థిక పరిస్థితులు, పోషణ వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి చిరు వ్యాపారం నిమిత్తం ఆర్థిక సాయం చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలతో సతమతమౌతున్న కుమారుని వైద్యం అందించడానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి విజెవి. రమణ, సర్పంచ్ పెయ్యల మంగేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు ఇచ్చేముందు తెలియదా..?

ప్రజాశక్తి - సామర్లకోట

హామీలు ఇచ్చేముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూటమి పార్టీల నేతలకు తెలియదా? అని పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ప్రశ్నించారు. బుధవారం పట్టణ వైసిపి విస్తృతస్థాయి సమావేశం పట్టణ వైసిపి అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత వైఎస్.జగన్‌కే దక్కుతుందని అన్నారు. సంపద సృష్టిస్తామని కబుర్లు చెప్పి నేడు హామీలు అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని మంత్రులు మాట్లాడటం దారుణమన్నారు. ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వ వైఫల్యం ప్రజలకు అర్థం అయిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజలు తగిన బుద్ధిచెప్పటానికి సిద్ధంగా ఉన్నారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్, నాయకులు దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీనారాయణ, మన్యం చంద్రరావు, ఇరుసుమల్ల సాయి, సేపేని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలి: డిపిఒ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో పారిశుధ్య సక్రంగా నిర్వహించి మోడల్ పంచాయతీగా గండేపల్లి పంచాయతీని తీర్చిదిద్దాలని డిపిఒ కె.రవికుమార్ అన్నారు. బుధవారం గడేపల్లిలో చేపట్టిన పారిశుధ్య పనులు ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడి తడి, పొడి చెత్త సేకరణపై పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు గ్రామంలో పంచాయతీ ద్వారా చేసే పనులను పరిశీలించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి ఫణీంద్రకుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి కె.బాలమణి, డిప్యూటీ ఎంపిడిఒ ఐఎన్.శ్రీనివాస్, డిపిఆర్‌సి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



రైతు పొలంలో నీటి కుంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

నీటి కుంటలతో మెరుగైన ఆదాయం

ప్రజాశక్తి - శంఖవరం

ఉద్యాన రైతులు నీటి కుంటలతో మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. బుధవారం మండలంలోని కత్తిపూడి గ్రామంలో ఉపాధి హామీ చట్టంలో ఉద్యాన రైతు గాబు జనార్ధనరావు పొలంలో నిర్మించిన నీటి కుంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుతో మాట్లాడి సాగు చేస్తున్న ఉద్యాన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి కొబ్బరి మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకించేందుకు నీటి కుంటలు ఉపయోగపడతాయని అన్నారు. వీటి ద్వారా ఉద్యాన రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని తెలిపారు. అయితే జిల్లాలో 2,500 నీటి కుంటలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 860 నీటి కుంటలు నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఉద్యాన రైతులకు బహుళ ఆదాయాన్ని అందించే నీటి కుంటలను జిల్లాలో ప్రతి రైతు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ఎంపిడిఒ లక్ష్మి రెడ్డి, ఎపిడి పి.జగదాంబ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో సుపరిపాలన

ప్రజాశక్తి - మండపేట



పాల్గొన్న మండపేట ఎంఎల్ఏ వేగుళ్ల

పట్టణంలోని 2,3 వార్డులలో బుధవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అభివద్ధిని మరిచారని వార్డులలో కనీస వసతులు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివద్ధి సంక్షేమం చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అద్దంకివారిలంక జగ్జీవన్ నగర్ కు చెందిన వైసిపి కార్యకర్తలు బుధవారం టిడిపిలో చేరారు. స్థానిక గ్రామ టిడిపి అధ్యక్షులు గాలిదేవర వసంతరాయుడు ఆధ్వర్యంలో మండపేట పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో వైసిపి కార్యకర్తలు వీడి టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారిలో మల్లిపూడి లక్ష్మణరావు, మల్లిపూడి సత్యనారా యణ, మల్లిపూడి ఏడుకొండలు, మల్లిపూడి ఏసు, మల్లిపూడి ఆనందరావు, మల్లిపూడి చిన అర్జన్న, మల్లిపూడి గంగయ్య, మల్లిపూడి జార్జి, మల్లిపూడి చిన ఏడుకొండలు ఉన్నారు. వీరందరికీ ఎంఎల్‌ఎ వేగుళ్ల పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మండపల్లి దొరబాబుపాల్గొన్నారు.

వైద్యానికి ఆదిత్య వాలంటీర్ల విరాళం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెంలో ఉన్న ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దాతృత్వాన్ని చాటుకున్నారు. భీమవరం పట్టణానికి చెందిన కె.విహాంత్ అర్జున్ అనే బాలుడు విజయవాడలో క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ పాకెట్ మనీ నుంచి కొంత సొమ్మును సేకరించి సుమారు రూ.68 వేలను యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డికి అందజేశారు. వాలంటీర్లు సేకరించిన సొమ్మును త్వరలోనే బాలుడి కుటుంబీకులకు అందజేస్తామని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ డి.కిషోర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఐవి. వీరాంజనేయులు పాల్గొన్నారు.

NAME CHANGE

Kakinada District, Annavaram Village, Sankhavaram Mandal the DUDALA DURGA SWAPNA, W/o. Dudala Sudhir Kumar, previously called as DUDALA SWAPNA, Residece of Annavaram Village, Sankhavaram Mandal, Now changed my name from **DUDALA SWAPNA** to **DUDALA DURGA SWAPNA.** Henceforth I will be called **DUDALA DURGA SWAPNA,** for all purposes.

DUDALA DURGA SWAPNA
W/o. D.Sudhir Kumar
D.No. 5-1, Railway Station Road
Annavaram Village, Sankhavaram (M)
Kakinada District, A.P., Pin: 533406
India, Cell: 7993535085

NAME CHANGE

Kakinada District, Annavaram Village, Sankhavaram Mandal the DUDALA SUDHIR KUMAR, S/o. Dudala Satyanarayana previously called as DUDALA SUDHEER KUMAR, Residece of Annavaram, Sankhavaram Mandal, Now changed my name from **DUDALA SUDHEER KUMAR** to **DUDALA SUDHIR KUMAR.** Henceforth I will be called **DUDALA SUDHIR KUMAR,** for all purposes.

DUDALA SUDHIR KUMAR
S/o. Satyanarayana
D.No. 5-1, Railway Station Road
Annavaram Village, Sankhavaram (M)
Kakinada District, A.P., Pin: 533406
India, Cell: 9177183081

పడిపోయినది

పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామానికి చెందిన దువ్వా నానాజీ, S/o. సత్యవతి తెలియజేయునది ఏమనగా,

నాకు కట్టమూరులో దాబా ఇల్లు కలదు. ఈ ఇంటికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెంబరు 3813 ను తీసుకుని ది. 30-6-2025వ తేదీన జిరాక్సు నిమిత్తం పెద్దాపురం మున్సిపల్ ఆఫీసు సమీపంలో వెడుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవల సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు: దువ్వా నానాజీ
S/o. సత్యవతి, కట్టమూరు
పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9966958998

ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - పిఠాపురం

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మాజీ ఎంపి వంగా గీత విమర్శించారు. బుధవారం స్థానిక రైస్ మిల్లర్ల అసోసియేషన్ కల్యాణ మండపంలో వైసిపి మండల అధ్యక్షులు అడపా రఘు అధ్యక్షతన మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పెన్షన్ ఇవ్వడం తప్ప ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. బటన్ నొక్కడం పెద్దపనా అంటూ గతంలో విమర్శించిన వారు ఇప్పుడు ఆ బటన్ నొక్కలేక చేతులెత్తేసారన్నారు. బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందించడం కేవలం జగన్‌కే సాధ్యమన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిట్ ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి - కాకినాడ

ఎంఎల్‌సి అనంతబాబు తన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఉదంతంపై కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడం హర్షనీయమని టిడిపి నాయకుడు సరిపెల్ల రాజేష్ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో దళితులపై దాడులు, హత్యలు చేయడం, లేకపోతే వారే ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడం పరిపాటిగా మారిందన్నారు. దళితులపై జరిగిన దాడులలో డాక్టర్ సుధాకర్, వీధి సుబ్రహ్మణ్యం, ఒక రిపోర్టర్‌కు శిరోమండనం చేయించడం ఇలా ఎన్నో ఉన్నాయన్నారు. సుబ్రహ్మణ్యం హత్య చేసిన విధానంపై సిట్ వేసి అసలు హత్య వెనక ఎవరెవరున్నారు? ఏం జరిగింది అనేదానిపై కూటమి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ హత్యపై మొదటి నుంచి నిస్పక్షపాతంగా పోరాడుతున్న న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పలివెల రవి అనంతకుమార్, కొల్లాబత్తుల అప్పారావు, బండి సత్యనారాయణ పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

ప్రజాశక్తి - శంఖవరం

రత్నగిరిపై సత్య దేవుని పాత కల్యాణ మండపంలో ఉద్యోగులకు యోగాపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ వీర్ల సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ తన దైనందిన జీవితంలో ఎన్నో మానసిక ఒత్తుడులకు గురౌతారని, అటువంటి వారు తప్పనిసరిగా యోగాపై దృష్టి సారించాలని అన్నారు. తద్వారా మానసిక ప్రశాంతతను పొందుతారని అన్నారు. కావున ప్రతీరోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని ఆయన సూచించారు.

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.640 of 2023 In AC No: 645 of 2020

Between:
Shriram Finance Limited, Amalapuram Branch, rep by its GPA holder
B.Srinivas Reddy, Amalapuram...D.Hr.
Vs
Bonthu Mani Kumari & Others ...J.Drs
Jdr3: Bonthu Dinakara Chandra Sekhara Venkata Ramana,
S/o. Subbarao, D.No.5-43/1A, Anathavaram, Uppalaguptham (M), Dr.B.R.Ambedkar Konaseema District, Mummidivaram JCJ

The above named D Hr company has instituted the above ARB EP against you, and the same stands posted to **25-07-2025** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.K.S.Bhaskara Sastry,
Amalapuram Dt.23-07-2025
Advocate, Amalapuram Cell: 81215 50987

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.731 of 2023 In AC No: 441 of 2013

Between:
Shriram Finance Limited, Amalapuram Branch, rep by its GPA holder
B.Srinivas Reddy, Amalapuram...D.Hr.
Vs
Allada Sai Babu & Others ...J.Drs
Jdr3: Allada Veera Veni, W/o. Subbarao, D.No.10-142, Sudapalem, Bheemanapalli, Uppalaguptam (M)

The above named D Hr company has instituted the above ARB EP against you, and the same stands posted to **25-07-2025** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram Dt.23-07-2025
Advocate, Amalapuram Cell: 98492 93793

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.No.34 / 2024

Between:
Polisetti Venkata Srinivasa Rao ...Appellant
and
Alapati Ratnaji ...Respondent

To: Respondent:
Alapati Ratnaji, W/o. Nageswara Rao, Hindu, Housewife, age 55 years, D.No. 4-51/3A, Near Uma Manovikasa Kendram, Rayudupalem, Kakinada Rural.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-07-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరి సుబ్రహ్మణ్యం
V.S.M.రాజు
అడ్వకేట్స్, డో.నెం.27-5-13, బుద్ధవరపువారి వీధి
కాకినాడ, సెల్: 9848333171

వేలం ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 7/2025
ఓ.యస్. నెం. 72/2018

Between:
కర్రి శ్రీధర్ రెడ్డి -డిక్రీ హోల్డర్
మరియు
కొత్త చలపతిరావు, (తండ్రి) మంగరాజు, హిందువు, వయస్సు 57 సం॥లు, డోరు నెం. 78-16-22, శ్యామలానగర్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. -జె.డి.ఆర్

పై నెంబరు డిక్రీ బాకీకి జడ్జిమెంట్ డెటార్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టు వారి సమక్షములో **ది. 07-08-2025వ తేదీన ఉదయం 10.30 గంటల** లగాయితు బహిరంగ వేలము జరుపబడును. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చును. మిగతా వివరములకు డిక్రీ హోల్డరు గారి అడ్వకేటు ఆఫీసు నందు గాని, పై కోర్టు నజారతు ఆఫీసు నందు గాని తెలియజేయబడును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, కోలమూరు గ్రామం, కోలమూరు గ్రామపంచాయతీ, రాజమండ్రి సబ్-రిజిస్ట్రీలో చేరిన జిరాయితీ మెరక ఆర్.యస్. నెం. 733/1బి, 733/1సి యందు పి.ఆర్. నెం. 116/84 ద్వారా అప్రూవల్ పొందిన లే-అవుటు దాఖలా ప్లాటు నెం. 3 యందు చ॥గ॥ 250 లు ఖాళీ నివేశ్న స్థలముకు హద్దులు, వివరము.

తూర్పు: రోడ్డు - అ. 45లు. **దక్షిణం:** రోడ్డు - అ. 50లు. **పడమర:** ప్లాటు నెం. 5రు స్థలము - అ. 45లు. **ఉత్తరం:** ప్లాటు నెం. 4 రు స్థలము - అ. 50లు.

సదరు హద్దుల మధ్య గల చ॥గ॥ 250లు ఖాళీ నివేశ్న స్థలము, అందు మామూలు ఈజిమెంటు హక్కులతో సహా.

డిక్రీ హోల్డరు విలువ: రూ. 10,00,000/-
అమీనా కిమ్మత్తు: రూ. 12,50,000/-
జె.డి.ఆర్. కిమ్మత్తు: ఇవ్వలేదు
మార్కెట్టు విలువ: రూ. 25,00,000/-లు నిర్ణయించడమైనది.

యం.ఆర్.సత్యసాయి (రాంబాబు)
అడ్వకేట్, డో.నెం.86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు,
రాజమహేంద్రవరం
సెల్: 9848376941

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలం, తామరాడ గ్రామం, మెయిన్‌రోడ్, డోర్ నెం. 3-121రు కాపురస్తులు **కుంచె కన్నయ్య గారి కుమారుడు కుంచె శివ గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 23-01-2017 సం॥ తేదీన కిర్లంపూడి మండలం, తామరాడ గ్రామ కాపురస్తులు కొత్తెం రామారావు గారి కుమారుడు (1) కొత్తెం అప్పారావు వీరి భార్య, (2) కొత్తెం వెంకటలక్ష్మి వారి ఇద్దరి కుమారులు, (3) కొత్తెం నరేంద్రనాయుడు, (4) కొత్తెం సురేంద్రనాయుడు వారి వద్ద నుండి కొనుగోలు చేసిన దస్తావేజు నెం. 129/2017 (SRO, జగ్గంపేట)రు గల దస్తావేజునకు సంబంధించిన **లింకు దస్తావేజు నెం. 3722/2016** (SRO, జగ్గంపేట) గల దస్తావేజును బ్యాగ్‌లో ఉంచుకుని ది. 15-7-2025వ తేదీన కాకినాడ జిల్లా, కిర్లంపూడి గ్రామంలో గల మా బంధువులు ఇంటికి వెళ్ళి అక్కడ దగ్గరలో గల జిరాక్స్ షాపునకు వెళ్లి జిరాక్స్ తీయించుకుని వచ్చుచుండగా సదరు లింకు దస్తావేజు పోయినది. కావున ఈ దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కుంచె శివ, S/o. కన్నయ్య
డోర్ నెం. 3-121, మెయిన్‌రోడ్, తామరాడ,
కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9885525621

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పిఠాపురం వారి సమక్షములో
ఓ.ఎస్. నెం. 192/2024

బిట్వీన్:
గరగ సత్యానందరావు -పిటీషనర్
మరియు
పెద్దింటి కాశీ విశ్వనాథం, తండ్రి: వీరబ్బాయి, 12-35, గాడ్ విగ్నేశ్వర టెంపుల్, సీతానగరం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా -రెస్పాండెంట్

పై నెంబరు గల కేసులో ప్రతివాది అయిన మీరు కోర్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై నెంబరు గల కేసులో మీ హాజరు నిమిత్తం ది. 11-08-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 11-08-2025వ తేదీ ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియచేయ వలెను. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా: ది. 11-08-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

బి.గౌరిమణి, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9000287043

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), ప్రత్తిపాడు వారి కోర్టులో
O.S. No. 99/2019

బిట్వీన్:
నీరుకొండ సూర్యనారాయణ -వాది
మరియు
అయోధ్యుల జానకమ్మ మరియు ఇతరులు -ప్రతివాదులు

పై దావాలో వాదియైన నీరుకొండ సూర్యనారాయణ గారు ప్రతివాదుల పైన పంపకం మరియు ఇతర పరిహారములు కొరకు పై కోర్టులో దావా వేయగా అందులో 7వ ప్రతివాది అయిన నీరుకొండ సూర్య తాయారు, 9వ ప్రతివాది అయిన నీరుకొండ రవి రాఘవేంద్రరావు గార్లకు శ్రీ కోర్టు వారి నుండి సమన్లు ఎన్నిమార్లు పంపినప్పటికి తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. కనుక 7, 9వ ప్రతివాదులు **దివి. 31-7-2025వ తేదీని ఉదయం 10.30 గంటలకు** స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకోవలెనన్ని, లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానించుట జరుగునని కోర్టు వారి ఆదేశంపై తెలియపరచడమైనది.

కొల్లా వీర్రాజు, అడ్వకేటు
ప్రత్తిపాడు, సెల్: 9866146075

ప్రకటన
మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 12/2023, M.P. 89/2018
O.P. 29/2011

Between:
M/s. శ్రీ ధనలక్ష్మి మ్యూచవల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కాకినాడ, ప్రొప్రయిటర్ బై ఇట్స్ జనరల్ మేనేజర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ పసుమర్తి వీర పైడన్న చెట్టి, S/o. అప్పారావు (లేటు) ...DHR
మరియు
శ్రీ తటవర్తి అయ్యన్నదొర & 10 మంది ఇతరులు ...JDRs

To:
1. తటవర్తి అయ్యన్నదొర, S/o. లేటు దేవి వెంకన్న దొర, 51 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. -1వ JDR
2. తటవర్తి నరశింహ వరమాలు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 39 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. -9వ JDR
3. తటవర్తి చిట్టిబాబు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 39 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. -10వ JDR

పై నెంబరు E.P. 12/2023 లో JDR లు అయిన మీ ముగ్గురికి అనగా 1వ JDR, 9వ JDR, 10వ JDR, DHR గారు ఎన్నిమార్లు నోటీసు బేటాను కట్టిననూ మీ ముగ్గురు అందుకోకుండా తిప్పి పంపించివేయు చున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ ప్రకటన మూలముగా మీ ముగ్గురికి తెలియజేయునది ఏమనగా, **ది. 30-7-2025వ తేదీన** మీకు ముగ్గురు న్యాయవాది కృతముగా గాని, స్వయముగా గాని, పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 నిమిషములకు** హాజరుగా ఉండవలయును. లేని యెడల మీ ముగ్గురిని ఎక్స్‌పార్టీ చేసి, మీ పరోక్షమున దావాను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 7013500599, 9059929277